


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 12 నవంబర్ 2025


# ప్రభుత్వ భూముల్లో లగ్జరీ విలాలా?

**ఏడి సర్వేలో సంచలనం...**

**రియాల్టర్ల రాజ్యం... రూల్స్ కు రెస్ట్? రెయిన్బో మెడోస్ మిస్టరీ...**

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండలం పరిధిలోని కిష్టారెడ్డిపేట్ రెయిన్బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూముల్లో అక్రమ ఇండ్లు నిర్మించి అమాయకులకు కట్టబెట్టిన బిల్డర్లు, స్థానిక బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో, మంగళవారం ఏడి సర్వే నిర్వహించారు. సుమారుగా ప్రభుత్వ సర్వే నంబర్ లో 40 కి పైగా ఇండ్లు నిర్మాణం చేసి అమాయకులను బలి చేశారని ఆయన మండిపడ్డారు. సర్వే నంబర్ 198,204, 208, 210 లో అక్రమంగా ఇండ్లను నిర్మించి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి తప్పుడు రికార్డులు చూపి అటు రెవెన్యూ, హెచ్ఎండిఏ, సర్వే అధికారులను బురిడీ కొట్టి అందిన కాడికి దండుకున్నారు. ఈ





మిగతా 2 లో..

# మద్యం బాటిల్లు ధ్వంసం చేసిన ఎక్సైజ్, పోలీస్ అధికారులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



పోలీసుల తనిఖీల్లో పెద్ద ఎత్తున పట్టుబడిన మద్యం బాటిల్లను పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఏఈఎస్ మణెమ్మ, సీఐ పరమేష్ గౌడ్, స్థానిక సీఐ ఎం. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సమయంతో పాటు పలు సందర్భాల్లో తనిఖీల్లో పట్టుబడ్డ మందు బాటిల్లను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా... ఎక్సైజ్ అధికారులు

మిగతా 2 లో..

# మున్సిపాలిటీని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ

మిగతా 2 లో..

## చెరుకు రైతుకు మద్దతు

# ధర అందేలా చూడాలి

రైతులు, అధికారులు,చక్కర కర్మాగారాల యజమాన్యా లతో కలెక్టర్ సమావేశం.

చక్కెర కర్మాగారాలను అధునికరించాలి.

చెరుకు హార్వెస్టింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికల రూపొందించాలి.

హార్వెస్టింగ్ అయిన చెరుకు వెంటనే ఫ్యాక్టరీ కి చేర్చి తూకం వేసేలా చూడాలి.

ఫ్యాక్టరీ జోన్ నాన్ జోన్ అంటూ వ్యత్యాసం చూపకుండా రైతులందరికీ ఒకే ధర చెల్లించాలి.

మద్దతు ధర, రవాణాచార్జిల విషయంలో రైతులు కంపెనీలు ఎవరు నష్టపోకుండా చూడాలి.

: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

చెరుకు రైతుకు గిట్టుబాటు అయ్యేలా చక్కర కర్మాగారాల యజమాన్యాలు మద్దతు ధర నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చక్కర కర్మాగారాల ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు షుగర్ కేన్ ఇన్స్పెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి తదితరులతో కలిసి ప్రస్తుత సీజన్లో చెరుకు క్రషింగ్, మద్దతు ధర నిర్ణయించడంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు నష్టపోకుండా కంపెనీ నష్టపోకుండా రైతుకు గిట్టుబాటు అయ్యేలా మద్దతు ధర చెల్లించాలని రెండు రోజుల్లో మద్దతు ధరలతో



మిగతా 2 లో..

# పుల్కల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



7 లో..

# ప్రభుత్వ భూముల్లో లగ్జరీ విలాలా?



(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ... అమీన్పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట్ రెయిన్బో మెడోస్ కాలనీలో బిల్డర్ల అరాచకాలకు అమాయకుల బలి, ప్రభుత్వ భూముల్లో 40 ఇండ్లు నిర్మించి, అందరి అధికారులను బురిడీ కొట్టించి అందిన కాడికి దండుకున్నారు..కొనుగోలు చేసిన వారిలో భయం మన భవిష్యత్తు ఏంటి అంటూ గుండెలు పగిలేలా రోదిస్తున్నారని ఆయన తెలిపారు. డాక్యుమెంటులో లోపాల బండారం, విచారణలో కీలక ఆధారాలు, సర్వేలో షాకింగ్ వివరాలు బయటకు భూమి రికార్డుల పజిల్, బాధితులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.



## చెరుకు రైతుకు మద్దతు

# ధర అందేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి..)

పాటు రవాణాచార్జీల నిర్ణయం కూడా కంపెనీలు ప్రకటించాలని ఈ సందర్భంగా కంపెనీల ప్రతినిధులకు సూచించారు. చక్కర ఫ్యాక్టరీల యజమాన్యాలు ఫ్యాక్టరీల యజమాన్యాలు తమ జోన్ పరిధి నాన్ జోన్ పరిధి రైతుల పట్ల వ్యత్యాసం చూపకుండా అధిక ధరను ప్రకటించాలన్నారు.చెరుకు యంత్రాల ద్వారా చెరుకు హార్వెస్టింగ్ చేసే రైతులకు తరువు శాతాన్ని నిబంధనల మేరకు తీసుకోవాలన్నారు రైతుకు రైతుకు మధ్య వ్యత్యాసాన్ని చూపడం సరికాదన్నారు వ్యవసాయ అధికారుల సహాయంతో సహాయ చేరుకు కమిషనర్ పర్యవేక్షించి ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా రైతులందరికీ మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి మాట్లాడుతూ.... రైతులకు అందాల్సిన రవాణా ప్రోత్సాహాన్ని విత్తన ప్రోత్సాహాలను ప్రతి రైతుకు అందించాలని ఫ్యాక్టరీల యజమాన్యాలకు సూచించారు.జహీరాబాద్ మొగుడంపల్లి మండలాలకు చెందిన రైతులకు కూడా అందాల్సిన రైతులను వెంటనే ఇవ్వాలని ఫ్యాక్టరీల యజమాన్యాలను ఆదేశించారు.ఫ్యాక్టరీలకు వచ్చిన చెరుకు 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా చూడాలని గణపతి ఫ్యాక్టరీ జోన్ కు సంబంధించి రైతులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత రైతుల చేరుకు క్రషింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చెరుకు రైతులకు సలహాలు సహకారాలు అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ మొబైల్ నెంబర్ను అందుబాటులో ఉంచాలని కంపెనీల యాజమాన్యాలను ఆదేశించారు. అవసరమైతే వ్యవసాయ అధికారుల సహాయం తీసుకొని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఒకరోజు ఒక గ్రామంలో హార్వెస్టింగ్ జరిగితే ఆ గ్రామానికి సంబంధించిన చెరుకు మొత్తం 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా పక్కా ప్రణాళికను రూపొందించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చక్కెర ఫ్యాక్టరీల యజమాన్యాలు రెండు రోజుల్లో వారి యొక్క నిర్ణయాన్ని సహేతుకంగా రైతులకు లాభదాయకంగా ఉండేలా ప్రకటించాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో ఫ్యాక్టరీల ప్రతినిధులు కృష్ణమోహన్, యుగంధర్, వెంగల్ రెడ్డి రవీందర్ రెడ్డి గోపి చక్కర శాఖకు సంబంధించి శ్రీనివాస్ రెడ్డి,నారాయణ, శివప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం బాటిల్లు ధ్వంసం చేసిన ఎక్సైజ్, పోలీస్ అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

ాట్లాడుతూ... 25 కేసులకు సంబంధించి తనిఖీల్లో పట్టుబడ్డ మద్యం సమూలంగా ధ్వంసం చేయడం జరిగిందన్నారు. దాదాపు 365 లీటర్ల మద్యం పారబోయగా, వీటి విలువ రెండు లక్షల రూపాయలు ఉంటుందన్నారు. కోర్టు క్లియరెన్స్ తో పాటు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో బొల్లారం సిఐ ఎం. రవీందర్ రెడ్డి, ఎస్సై కృష్ణారెడ్డి, ఎక్సైజ్ ఎస్సై రాములు, హెడ్ కానిస్టేబుల్ నందు సింగ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు.ఈ సందర్భంగా గడ్డపోతారంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారినీ అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. నిత్యం టాంకర్ల రాకపోకల తో రోడ్డు ధ్వంసంమైందని వెంటనే ట్యాంకర్ల యజమానులతో సి ఎస్ ఆర్ నిధులు వెచ్చించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ అంశాలపై ఆరా తీశారు. 100 శాతం కార్యక్రమాన్ని బిఎల్ ఓ వాళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. నూతన మున్సిపాలిటీలో సిటిజన్ సర్వీస్ ఛార్టు ఏర్పాటు చేయాలని సర్వీస్ లాగిన్ ల గురించి తెలుసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, మేనేజర్ మధుసూదన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నగరం గ్రామంలో వడ్ల కనుగోలు కేంద్రం పరిశీలన

రామాయంపేట మేజర్ న్యూస్



నగరం గ్రామంలో పాక్స్ సొసైటి రామాయంపేట ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంను గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ పరిశీలించుట జరిగింది. వడ్ల కనుగోలును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు పాత్లోత్ బాబు, కేతావత్ సురేష్,రైతులు తదితరులు ఉన్నారు.

## డిసిసి బ్యాంకు ఏర్పాటు కోసం బ్యాంకు అధికారుల పరిశీలన

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో డిసిసి బ్యాంకు ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు అధికారులు మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. రైతులు మాట్లాడుతూ మండల కేంద్రంలో డిసిసి బ్యాంకు ఏర్పాటు చేయడం అత్యవసరమనీ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మండల ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ మండల కేంద్రంలో గ్రామీణ బ్యాంకు ఒక్కటే ఉండడం వలన రైతులకు వ్యాపారస్తులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఉమ్మడి రామయంపేట మండలంలో అనేక బ్యాంకులు ఉన్నాయని వాటి వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. నిజాంపేట మండలంలో నాలుగు బీడీ కంపనీలు ఉన్నాయని, రైస్ మిల్లులు 10, మండలంలో దాదాపు 8 జిల్లా పరిషత్ హై స్కూలు,లు ఒక ఎస్సీ బాలుర హాస్టల్, మండల పరిధిలోని చుట్టుముట్టు గ్రామాలను కలిపి దాదాపు 50 గ్రామాల వరకు ఉంటాయన్నారు. బీడీ కంపెనీ లో నుండి దాదాపు 20 బీడీల లారీలు పూనా ముంబై గుజరాత్ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు రవాణా అవుతుంటాయని తెలిపారు.

# రోడ్డుపై షాపులను తొలగిస్తున్న మున్సిపల్ కమిషనర్



**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ప్రతి మంగళవారం (అంగడి) ఉండడంతోని నిత్యం రోడ్డు ఇరువైపులా ఫుట్పాట్ షాపులు పెట్టడంతోనే ప్రతిరోజు రోడ్డుపై వాహనాలు నడపడంతో ఫుట్పాట్ వ్యాపారస్తులు రోడ్డుపైకి దుకాణాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరియు రోడ్డుపై వెళ్లే భారీ వాహనాలకు ఇబ్బందిగా మారింది, మంగళవారం స్థానిక ఎస్సై శివానందం మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో కలిసి ఫుట్పాట్ షాపులను తొలగించారు, ఫుట్పాట్ వ్యాపారస్తులు మా జీవన ఉపాధి రోడ్డుపైనే ఉంటుంది బయట నుండి అప్పులు తెచ్చి రోడ్డుపై పెట్టుబడి పెట్టి అమ్ముకుంటున్నాం అంటూ ఆవేదన కానీ మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డుపైకి దుకాణాలు పెట్టడం వల్ల యాక్సిడెంట్స్ మరియు వాహనాలకు ఇబ్బందిగా తయారైందని వ్యాపారస్తులే ముందుకు వచ్చి తమ షాపులను రోడ్డుపై పెట్టకుండా చూసుకోవాలని ఎస్సై శివానంద, కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు,

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



తూప్రాన్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి ధాన్యం కుప్పలను పరిశీలించి మ్యాచర్ చూసి రైతులుఆదార్యపడవద్దు ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దళారుల నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రేమ్ కుమార్, వ్యవసాయ సహకార సొసైటీ ఇన్చార్జి యాదగిరి, పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మండల విద్యుత్ శాఖ ఏఈగా చంద్రశేఖర్

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట మండల విద్యుత్ శాఖ ఏఈగా చంద్రశేఖర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.. పాపన్నపేట మండలంలో ఏఈగ పనిచేస్తూ బదిలీపై పెద్ద శంకరంపేట మండలానికి వచ్చారు.. కాగా గతంలో చంద్రశేఖర్ పెద్ద శంకరంపేట మండలంలో విద్యుత్ శాఖ ఏయిగా పనిచేశారు.. విద్యుత్ శాఖలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు... విద్యుత్ శాఖ లైన్ మెన్ లు.. సిబ్బందితో సమన్వయంతో కలిసి పనిచేస్తూ మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు..

## కరెంట్ షాక్ తో హనుమాన్ భక్తుని మృత్యువాత

**రామాయంపేట**

ఉమ్మడి మండలం నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్నగారి లాలాగౌడ్ (53)కంటెంట్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాడు.రామాయంపేట లోని ఆయన హొటల్ వద్ద లాలాగౌడ్ తో పాటు వినయ్ లు షెడ్డుకు ఆనుకుని ఉన్న సపోర్ట్ స్టాండ్ ను పట్టుకోగా షాక్ తగిలి పడిపోయారు.వెంటనే తేరుకున్న వినయ్ లాలాగౌడ్ ను తన మెడలోని టవల్ తో పైకి లాగాడు.అప్పటికీ ఆయన చనిపోయినాడు.ఇరువురు హనుమాన్ మాల ధరించి ఉన్నారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.లివిప్లవ బాట నుంచి భక్తి మార్గం.విప్లవ మార్గంలో నడిచిన లాలాగౌడ్ జనజీవన స్రవంతిలో చేరి భక్తిబాట పట్టాడు.ఎంతో కాలంపాటు పీపుల్స్ వార్ మిలిటెంట్ స్థాయి నుంచి దళ కమాండర్ వరకు ఎదిగాడు. 1995లో పోలీసులకు దొరికిన లాలాగౌడ్ రియల్ ఎస్టేట్ లో స్థిరపడ్డాడు.పిదప 2023లో రామాయంపేటలోని మెదక్ రూట్లో హనుమాన్ ఆలయాన్ని నిర్మించారు.అప్పటినుంచి తన భక్తి మార్గాన్ని పెంచిన ఆయన ఇటీవలే పట్టణంలో ఓ హొటల్ స్థాపించి నడుపుతున్నాడు.హొటల్ వృత్తిలో స్థిరపడుతున్న క్రమంలో కరెంట్ రూపంలో మృత్యువు ఆయన్ని కబళించింది.లిబారీగా తరలివచ్చిన నేతలు,స్నేహితులు.ఆయన మృతి వార్త తెలిసి పెద్ద సంఖ్యలో నాయకులు,స్నేహితులు తరలివచ్చారు.స్వగ్రామమైన నస్కల్ లో జరిగిన అంత్యక్రియల్లో టి.పి సి.సి కార్యదర్శి సుప్రభాత్ రావు, కాంగ్రెస్,టి.ఆర్.ఎస్ నాయకులు గజవాడ నాగరాజు సరాఫ్ యాదగిరి, రమేష్ రెడ్డి,దేమే యాదగిరి, చింతల స్వామి, శ్రీధర్ రెడ్డి,నాగరాజు,లింగం గౌడ్, కొమ్మాట సత్యనారాయణ,గా0డ్ల విఠల్ ,మున్సిపల్ మాజీ చైర్మెన్ జితేందర్ గౌడ్, భాదె చంద్రం,అహ్మద్, నిజాంపేట మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,లు ఉన్నారు.

## మండల కేంద్రంలో మంచినీటి కొరత

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో మంచినీటి ఇబ్బందులకు గురవుతున్న గ్రామ ప్రజలు కొల్చారం గ్రామంలో చాలా రోజులుగా మంచినీటి ఇబ్బందులకు గురవుతున్నారు అసలే మిషన్ భగీరథ నీటి కొరత ఉండడంతో ఎక్కడికి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాలో అర్థం కానీ పరిస్థితుల్లో గ్రామ ప్రజలు అసలే గ్రామాల్లో సర్పంచుల పరిపాలన లేకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలవని పరిస్థితిలకు గురవుతున్నారు పై అధికారులకు సమస్యలు తెలిపినప్పటికీ పట్టించుకోని పరిస్థితుల్లో ఉన్నటువంటి వైనం ఇప్పటికైనా తమ సమీపంలోని ఉన్నటువంటి బోరుబావిని రిపేరు చేయించి తమ బాధలను తొలగించాలని వేడుకుంటున్నారు

## డిసిసిబి బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఖలీముద్దీన్

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**




డిసిసిబి బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఖలీముద్దీన్ అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో డిపాజిట్ల సేకరణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మహిళలకు బ్యాంకు అందిస్తున్న సేవలు గురించి వివరించారు.. నూతన డిపాజిట్ల గురించి.. సీనియర్ సిటిజెన్లకు ఇచ్చే వడ్డీ గురించి.. రైతులకు సంబంధించి వ్యవసాయ రుణాలు.. బంగారంపై ఇచ్చే రుణాలు.. తదితరు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు.. డిసిసిబి బ్యాంకులో డిపాజిట్లు చేయాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు రవీందర్ సూర్య ప్రకాష్.. డి సి సి బి బ్యాంకు సిబ్బంది వినయ్ కుమార్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**




తూప్రాన్ మండలం వెంకయ్య పల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వెంకటయిపల్లి, మెదక్ జిల్లా యందు జిల్లా పోలీస్ కళా బృందం వారిచే వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు %+%.సిద్దిరాములు, అధ్యక్షతన, పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల అవగాహన, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ అనే అంశాలపై స్థానిక ఎస్సై శివానంద్ మెదక్ ఎస్పీ ఆఫీస్ హెడ్ కానిస్టేబుల్ సురేందర్ గారి ఆధ్వర్యంలో చక్కని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ముఖ్యంగా 9, 10 తరగతుల విద్యార్థులు ఎలాంటి పొరపాట్లు, తప్పటడుగులు వేయకుండా, వ్యాసనాలకు బానిస కాకుండా ఉండటానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. డ్రగ్స్ వల్ల అనర్దాలు, సైబర్ నేరాల వల్ల జరిగే నష్టాలు, రోడ్డు భద్రత, బాల్య వివాహలపై చాలా చక్కని మేల్కొలుపు కార్యక్రమాన్ని వారి అభినయంతో, పాటలతో, ఆటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఉపాధ్యాయులు శివకుమార్, వసుధ, రతన్, రవీందర్, జ్యోతి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా బాట విద్యుత్ అధికారులు

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టారు, పట్టణంలోని అభ్యాస పాఠశాల దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ దగ్గర పొదలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు, ఈ సందర్భంగా డివిజన్ అధికారి డి ఈ గరత్మంతొరాజ్ ,విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిశీలించినందుకు సిఎండి ఆదేశాల మేరకు వారంలో మూడు రోజులు శనివారం మంగళవారం విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని ప్రజా బాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు, ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏ ఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ అధికారులు సహదేవ్, తదితరులు పాల్గొన్నారు,



# జీవితంలో ఎదగాలంటే ఎవరిని మోసం చేయకూడదు



## సిద్దిపేట జిల్లా సిపి విజయ్ కుమార్

**మెదక్ మేజర్‌న్యూస్:**

జీవితంలో ఒక స్థాయికి ఎదగాలంటే ఎవరిని మోసం చేయకుండా ఉండాలని అప్పుడే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు బాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు ముందుగా జ్యోతిని వెలిగించి ఆటలను ప్రారంభించే ఎలా మాట్లాడారు మెదక్ జిల్లా నుంచి వచ్చినటువంటి క్రీడాకారులందరూ అత్యుత్తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపు ఓటమిలను పక్కన పెట్టాలని ఆయన అన్నారు మంచి అనుభవాన్ని తమ వెంట తెచ్చుకోవాలని ఆయన క్రీడాకారులకు సూచించారు ఎవరు కూడా ఎలాంటి పక్షపాతం లేకుండా క్రీడలను నిర్వహించాలని వ్యాయామ ఉపాధ్యాయులకు వివరించారు ఆటలు ఆడినప్పుడు గెలుపు ఓటములు ఉండడానికి ఉండవని గెలవడమే నేర్చుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలోగొల్లపల్లి గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైపాల్ రెడ్డి క్రీడల ఓఎస్డి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కన్వీనర్ గోపాల్ రెడ్డి కొండపాక మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం డబ్బులు రాక రైతుల ఇబ్బందులు



**మెదక్ మేజర్‌న్యూస్:**

అకాల వర్షాలతో నష్టపోయిన ధాన్యాన్ని విక్రయించిన డబ్బులు రాక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య లు ఆరోపించారు. మంగళవారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో విలేకరులతో మాట్లాడాతు.వరి ధాన్యం అమ్మి 20 రోజులు గడిచిన రైతులకు అకౌంట్ లో డబ్బులు జమ కావడం లేదని మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు రైతులు అమ్మిన ధాన్యానికి రైతుల అకౌంట్ లోకి డబ్బులు పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అని విమర్శించారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.నంగునూరు మండలం వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన ధాన్యానికి డబ్బులు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ఎరువులు, పెట్టు బడి సహాయం అందించి ఆదుకున్నారని తెలియజేశారు. అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేసేవారని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పాలిట శాపంగా మారారని పెట్టుబడి సాయం అందించడంలో ఆలస్యం, నకిలీ విత్తనాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పెట్టిన శ్రద్ధ రైతులపై పెట్టడం లేదని మండి పడ్డారు .రైతుల కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఓట్లు కావాలి రైతులు పండించిన పంట ధాన్యం విక్రయించిన ఇప్పటికీ డబ్బులు అందకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన 6 గ్యారంటీ లు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు చక్రవర్తి, రంగు రాజు గౌడ్, చెలికాని మల్లేశం, తాళ్ళపల్లి వీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశిని చిన్న మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తాం



## - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

**మెదక్ మేజర్‌న్యూస్:**

ఇందుర్తి మాజీ శాసనసభ్యులు దేశిని చిన్న మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశినీ చిన్న మల్లయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం మంత్రి పొన్నం సంతాప ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశిని చిన్న మల్లయ్య ఈ ప్రాంతానికే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మల్లయ్య కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరాడంబరంగా జీవనం సాగించి సీపీఐ పార్టీకి చిన్న మల్లయ్య విశిష్ట సేవలు అందించారన్నారు. దేశిని చిన్న మల్లయ్య వారసుడిగా తన ఆశయాలను కొనసాగిస్తానని మంత్రి పొన్నం తెలిపారు.

# అసిస్టెంట్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**మెదక్ మేజర్‌న్యూస్:**

కొండపాక ఆదర్శ పాఠశాల హాస్టల్లో ఖాళీగా ఉన్న 2 అసిస్టెంట్ ఉక్కు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు దరఖాస్తు చేసుకోవాల్సిన అభ్యర్థులు ఏడవ తరగతి పాసై ఉండాలని వయసు 18 సంవత్సరాల నుండి 45సంవత్సరాలు లోపు ఉండాలని అన్నారు ఆసక్తి అర్హత ఉన్నవారు ఈనెల 12వ తేదీ నుండి 15వ తేదీలోగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కుదరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు దరఖాస్తుదారులు మండలానికి చెందిన వారై ఉండాలని నివాస ధ్రువీకరణ పత్రము జత చేయాలవి అన్నారు అభ్యర్థుల ఎంపికలు జాబితాలో మండల లెవెల్ కమిటీ సమావేశంలో అభ్యర్థుల ఎంపిక చేస్తారని తెలిపారు ఏమైనా సందేహాలు ఉంటే పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కి 9392510825ఫోన్ ద్వారా తెలియజేయాలని అన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..

**మెదక్ మేజర్‌న్యూస్:**



మండల పరిధిలోని పోతారెడ్డి పేట గ్రామ వాస్తవ్యులు కాకి సైదయ్య అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా చైర్మన్ వెంకటయ్య అతనిని మంగళవారం రోజున పరామర్శించారు. అలాగే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.రుద్రారం గ్రామ వాస్తవ్యులు గరిపల్లి యాదగిరి అనారోగ్యంతో బాధపడుతుండగా అతనిని వారి స్వగృహంలో పరామర్శించారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకులు జన్నారెడ్డి రెడ్డిపల్లి శ్రీనివాస్ నేరెళ్ల నవీన్ బిట్ల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**మెదక్ మేజర్‌న్యూస్:**

మండల పరిదిలోని మంగళవారం రోజున ఎనగుర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో గల 33 మంది విద్యార్థిని విద్యార్థులకు సొంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అనంతరం చైర్మన్ వెంకటయ్య విద్యార్థులతో మాట్లాడుతూ మంచి విద్యను నేర్చుకొని ఉన్నత ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య ను పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య తో పాటు మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య గౌడ్ నాయకులు జన్నారెడ్డి రామేశ్వరం పల్లి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.



# మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ..!

## పాలాల్లోకి వృధాగా పారుతున్న నీరు పట్టించుకోని అధికారులు



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మిషన్ భగీరథ పైప్ లైన్ కు బొక్క పడింది. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహర్తించడంతో మిషన్ భగీరథ తాగునీరు వృధాగా పోతున్న సంఘటన మండలంలోని న్యాల్కల్ నుంచి బీదర్ రోడ్డు సమీపంలో మంగళవారం నాడు జరిగింది. ప్రజలకు తాగునీటిని అందించేందుకు పైప్ లైన్ ఏర్పాటు చేశారు. అయితే ఈ పైపులైనుకు బొక్క ఏర్పడడంతో గ్రామాల సమీపంలో గల పొలాల్లోకి వృదాగా నీరు పోతున్నది. ప్రతిరోజు స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు రోడ్డుపై వరదలా ప్రవహిస్తున్నా ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల ఆయా గ్రామానికి చెందిన గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి లీకైనా మిషన్ భగీరథ పైపుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పేదల బియ్యం పక్కదారి... సరిహద్దు స్నేహబంధం దుర్వినియోగం...

## రికార్డులో కొరత... గ్రౌండ్లో అక్రమ నిల్వ...
## రేషన్ దందాలో కొత్త దోపిడి...
## నూకలుగా మార్చి విక్రయం...
## రీసైక్లింగ్ లేదంటే ఇతర రాష్ట్రాలకు సరఫరా...
## కలెక్టర్ చొరవ చూపాలంటున్న ప్రజా సంఘాలు...




**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్ ఎగ్జిట్, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ లో 300 ల టన్నుల రేషన్ బియ్యం ను ఉదయం అమీన్ పూర్ పోలీసులు గుజరాత్ కు వెళుతున్న వెహికల్ లారీ నీ పట్టుకున్నారు..లారీ నెంబర్ జీజే 25 డబ్ల్యు 2997 రేషన్ షాపుల నుండి మధ్యవర్తి ద్వారా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని సమాచారం మేరకు చాకచక్యంగా మంగళవారం ఉదయం లారీని సీజ్ చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కొత్తదంద నెలకొంది రేషన్ స్టోర్లో ప్రభుత్వం కార్డు, బియ్యం సరఫరా చేయడం ప్రజలు ఎక్కువగా సన్నబియానికి అలవాటు పడటం, రేషన్ దందా జోరుగా సాగడానికి తెరలేసింది.కిలో 10 రూపాయలకు కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు. ఇన్నాళ్లు లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి విక్రయించేవారు వాటిని రవాణా చేసే సమయంలో తలకు మించిన భారంగా మారేది. ఒక పక్క పోలీసులు, మరో పక్క టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులతో పట్టుబడ్డ బియ్యం లక్షల్లో ఉండటం, దందా చేసి కలిసి రాకపోవడంతో రేషన్ మాఫియా ఇప్పుడు కొత్తదారులకు తెరలేసింది. రేషన్ బియ్యం నూకలుగా మార్చి విక్రయించడం మొదలుపెట్టారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశారా లేదా ఇంకా తెలియాల్సి ఉంది.పోలీసులు ఉదయం సీజ్ చేసిన రేషన్ బియ్యం లారీ.... ప్రభుత్వ గోదాం వదిలి ప్రైవేట్ కాలేజ్ గ్రౌండ్కు కు తరలించడంపై, ప్రజా సంఘాల అగ్రహం. ఉదయం నుండి సాయంకాలం వరకు 300 ల టన్నుల అక్రమ రేషన్ బియ్యం లారీ అక్కడే తిష్ట వేసింది. స్థానికుల వివరణ కోరగా... ఉదయం పట్టుకున్న బియ్యం సాయంకాలం వరకు గ్రౌండ్లో ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తుంది అని తెలపడం జరిగింది. పేదల బియ్యం ఇది కూడా లాభాలకు వాడుకుంటారా, అని గ్రామ పెద్దల ఆవేదన.

చట్టం అందరికీ సమానం అయితే పారదర్శకంగా ఎందుకు చేయట్లేదు అంటూ డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సప్లై అధికారులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వేసింది అని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం అంటేనే ఒక మినీ ఇండియా నిత్యం రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు మాత్రం గప్చుప్ గా ఉండడం పై విడ్డూరంగా ఉందని అన్నారు...



# వైభవంగా రేణుకా మాతా అభిషేకం



**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

కొల్చారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి కి ఘనంగా పూజా కార్యక్రమాలు ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము ఆనంతరం 26 వ మంగళవారం నాడు ఎనగండ్ల గ్రామానికి చెందిన కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ మంత్రో చ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, సంఘమేశ్వర్, ప్రభాకర్,టీ. ఆంజనేయులు, నాగభూషణం,చౌరి గారి చిన్న రాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్,రాజిరెడ్డి భాస్కర్, సంజీవ్ రావు, సాయి కుమార్ సుధాకర్ గౌడ్,పాండ్ర వెంకటేష్, వెంకటరమణ, పాపగౌడ్, నారాయణగౌడ్, రామానుజం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల్లో చోరీ

**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట పట్టణంలో సోమవారం అర్ధరాత్రి రెండు షాపుల్లో చోరీకి పాల్పడ్డ సంఘటన జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని చింతల రాజ మల్లయ్య పార్టీలైజర్ షాపులో, ఏ 1 మొబైల్ షాప్ లో రెండు చోట్ల ఒకేసారి దొంగతనానికి పాల్పడ్డారు. ఫర్టిలైజర్ షాపులో రూ.15వేలు చోరీ జరిగిందని యజమాని చింతల రాకేష్ జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తి షట్టర్ తాళాలు పగులగొట్టి లోనికివెళ్లి సుమారు 15 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎదురుగా ఉన్న ఓ మొబైల్ షాప్ లో సుమారుగా 25 ఫోన్ లు చోరీకి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు. రెండు షాపుల్లో సిసి ఫుటేజ్ లో చోరీకి పాల్పడిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. బాధితుడు తెలిపారు. ఇద్దరి నుంచి ఫిర్యాదులు తీసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు జోగిపేట ఎస్ ఐ పాండు గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

## సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి
## ముదిరాజ్ సంఘం సభ్యులు పిలుపు

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ప్రతి నెల నిర్వహించే ముదిరాజ్ కుల సంఘం కార్యక్రమాన్ని మంగళవారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పి. గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభాకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముదిరాజ్ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, సంఘం బాధ్యతలు మార్పులు, చేర్పులు చేసి కొత్తవారికి బాధ్యతలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న భవనాన్ని పూర్తిచేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ముదిరాజ్ లు రాజకీయంగా, ఆర్థికంగా అందరి సహాయ సహకారాలు తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బొల్గర్ సంగప్ప ముదిరాజ్, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, ప్రభాకర్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, ప్రదీప్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, సుధాకర్, నాగరాజ్, నర్సింలు, సత్యనారాయణ, బేతాళుడు, రాఘవేందర్, శివాజీ,కృష్ణ, మల్లికార్జున్, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో

# రిజర్వేషన్ కల్పించాలి......

### గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ ........



**పుల్కల్ మేజర్ న్యూస్**

పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ పేర్కొన్నారు.మంగళవారం నాడు సంగారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనుల జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్టు, ఇతర సౌకర్యాలు లభిస్తాయన్నారు. 2014కు. పూర్వం సమైక్యాంధ్ర ప్రదేశ్ గిరిజనులకు (6) ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 పది శాతం రిజర్వేషన్లు పెరిగాయి. కానీ, తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో రెండు నుండి మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే అసెంబ్లీలో 12, జిల్లాల్లో ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లోనే పార్లమెంటులో 2 స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో ఏడు నుండి ఎనిమిది శాతం గిరిజనులు ఉండే 7 మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కేటాయించలేరన్నారు. దీనిప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల గిరిజనులకే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతంలోని 7 జిల్లాల మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించారన్నారు. రాష్ట్ర గిరిజన జనాభాలో 70 శాతం మైదాన ప్రాంత జిల్లాలు మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ హైదరాబాద్ అసెంబ్లీ పార్లమెంట్ లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రామావత్ కిషన్ నాయక్, మాజీ వార్డ్ మెంబెర్ భీమ్లా నాయక్, ఖీమ్ లాల్ నాయక్, ఖోల పాండ్య, మల్లి కార్జున్, మోత్య నాయక్, భజన కారి సుభాష్ నాయక్, గోమ్య నాయక్, శ్రీనివాస్ నాయక్ లు పాల్గొన్నారు.

# వేలంపాటకు మంచి స్పందన

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన స్క్రాప్ బహిరంగ వేలం పాటను మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలంపాటకు దరఖాస్తు చేసుకున్న ఐదుగురు వ్యక్తులకు అధికారులు వేలాన్ని నిర్వహించారు. ఈ వేలంపాటలో పాల్గొనేందుకు 1000 రూపాయలు, నాన్ రిఫండ్డబల్, డీడీల రూపంలో 50 వేల రూపాయలు రిఫండబుల్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన వేలంపాటలో అబ్దుల్ వహీద్ అత్యధికంగా కిలో ఒక్కటికి రూపాయలు 26.50 పైసలు రేటు పాడి స్క్రాప్ కొనుగోలు హక్కులు పొందారు. అదేవిధంగా వర్కింగ్ కండిషన్లో లేని స్క్రాప్ కింద తుప్పు పట్టిపోయిన వాహనాలు ఇనుప వస్తువులకు తూకం వేయగా వచ్చిన వేలం పాటకు నిర్ణయించిన తుది రేటును డీడీల రూపంలో చెల్లించగా సదరు కాంట్రాక్టర్కు స్క్రాప్ ను సాధీనం చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్స్ కిష్టయ్య, మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు, మున్సిపల్ సిబ్బంది ,దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



# అనంతసాగర్‌లో 'రాజకీయ అదృష్టవంతులు' ఎవరు

## మార్పులు చూపిస్తున్న సమీకరణాలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

అనంతసాగర్ ఒకప్పుడు ప్రత్యక్ష ఎన్నికలలో టిడిపి నాయకుడు మోహన్‌రెడ్డి ఎంపీపీగా గెలిచి రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గ్రామం. ఆకుతోటలకు ప్రసిద్ధిగాంచిన ఈ గ్రామం, సదాశివపేటకు సమీపంలో ఉండటంతో మండలంలో రెండవ పెద్ద గ్రామపంచాయతీగా రాజకీయ ప్రభావం చూపుతూ వచ్చింది. గత పది సంవత్సరాల్లో ఎమ్మెల్యే, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికల ప్రచారాలకు ఇదే గ్రామం ప్రథమ వేదికగా మారడం విశేషం



అమీనుద్దీన్ ప్రభాకర్ విజయాలతో ఉద్యమ నాయకత్వం

ఉద్యమకారులుగా ఎదిగిన అమీనుద్దీన్ ఐదు సంవత్సరాలు సర్పంచ్ స్థాయిలో విజయవంతంగా పాలన అందించారు. ప్రభాకర్ ఎంపీటీసీగా గెలిచి అనంతసాగర్ రాజకీయాల్లో తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. ఈ ఇద్దరి నాయకత్వం గ్రామాన్ని ప్రధాన రాజకీయ కేంద్రంగా మలిచింది.

ఇంద్రారెడ్డి సతీమణి సర్పంచ్ గా విజయం నుంచి గ్రామ రాజకీయాల కేంద్ర బిందువుగా ఎదుగుదల

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ మహిళ రిజర్వేషన్ రావడంతో ఇంద్రారెడ్డి తన సతీమణిని బరిలోకి దించి భారీ మెజార్టీతో గెలిపించారు. అప్పటి నుండి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలే కాదుమొత్తం రాజకీయ పల్లె గడియారాన్ని ఇంద్రారెడ్డి తన చుట్టూ తిరిగేలా మార్చుకుంటూ వచ్చారు.

కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్ దాకా రాజకీయ చిరునామా

గ్రామంలో ఇప్పుడు అన్ని రాజకీయ లెక్కలూ ఇంద్రారెడ్డి చుట్టూ తిరుగుతున్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరి, సర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవలు అందించిన ఆయన, తరువాత టీఆర్ఎస్‌లో చేరి ప్రస్తుతం ఆ పార్టీ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలో సామాజిక సేవ, పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారాలకు ఎప్పుడూ ముందుండే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఈసారి స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారడంతో వరుసగా ఎంపీపీ జడ్పిటిసి అవకాశాలు రానప్పటికీ ఇంద్రారెడ్డి తనకు నమ్మకంగా పనిచేసిన వారిని గెలిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రిజర్వేషన్ ఎవరికొచ్చినా గెలుపు కోసం శ్రమిస్తున్నారు.

# పత్తి జన్నింగ్ మిల్లును తనిఖీ చేసిన ఏవో

**రాయికోడ్,**

మండలంలోని నాగ్వర్ గ్రామ శివారులో గల పత్తి జిన్నింగ్ మిల్లును మండల వ్యవసాయ అధికారిని సారిక మంగళవారం నాడు సందర్శించడం జరిగింది సందర్శనలో భాగంగా రైతులతో మరియు సిసిఐ అధికారులతో పత్తి నాణ్యత గురించి చర్చించడం జరిగింది నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా అధికారులు పత్తి కొనుగోలు చేయాలని వారికి సూచించారు అదే విధంగా సకాలంలో రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా సిసిఐ వారిని ఆదేశించడం జరిగింది. మరియు ప్రతి రైతు కూడా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత మాత్రమే పత్తిని జిన్నింగ్ మిల్లుకు తీసుకువెళ్లాలని సూచించారు ఈయొక్క కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు సారిక ఏఈఓ లు శివ కుమార్, నిఖిల్ రమేష్, మరియు సిసిఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

## పత్తి మిల్లు వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య



**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రం తనిఖీ చేశారు సొసైటీ నుండి ఒకటే కొనుగోలు కేంద్రం ఉండడం వల్ల రైతులకు ఆరబోయడానికి స్థలం లేక తొందరగా కాంటా కాకుండా పడికాపులు కావాల్సి వస్తుందని రైతులు కలెక్టర్ దగ్గర మొరపెట్టుకున్నారు తూకంలో కూడా 41 కేజీలు మాత్రమే పెట్టాలని కలెక్టర్కు వేడుకున్నారు వరి ధాన్యాన్ని తేమశాతాన్ని పరిశీలించారు అనంతరం పత్తి మిల్లు లోనికి వెళ్లి తనిఖీ చేశారు పత్తి మిల్లు యజమానులు ఒక్క ఎకరానికి 12 క్వింటాళ్లు పత్తి తీసుకోవాలని అలా కాకుండా 7 క్వింటల్లు మాత్రమే తీసుకోవడం వలన మిగిలిన పంట ప్రైవేట్ గా అమ్ముకోవాల్సి వస్తుందని దానితో నష్టపోతున్నామని కలెక్టర్ కు రైతులు తెలియజేశారు ఈ విషయాన్ని పై అధికారులకు తెలుపుతానని ఆమె హామీ ఇచ్చారు అనంతరం సింగూర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారు చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో 100% ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు వంటగది పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు స్టోర్ పరిశీలించి వాటిపై మ్యానుఫ్యాక్చర్ డేట్ లను తనిఖీ చేశారు భోజనశాలను తనిఖీ చేసి ప్రిన్సిపాల్ కు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు చుట్టుపక్కల ఉన్న చెత్తను తీసివేయాలని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపల్ గంగాధర్ కు సూచించారు అనంతరం గోంగ్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థాయిని బట్టి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు మండలానికి మంజూరైన ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులకు అడిగి తెలుసుకున్నారు వివిధ గ్రామాల రైతులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు నూతన విధానాల వల్ల నష్టపోతున్నామని రైతులకు మేలు జరిగే విధంగా ఆన్లైన్ యాప్ సిస్టం తీసివేయాలని కలెక్టర్ ప్రావీణ్యకు వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పాండు, సివిల్ సప్లై డిఎస్ఓ, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఆనంద్ మేరీ, హౌసింగ్ ఏఈ శ్రీదేవి, ఈవోపీఆర్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఏవో చైతన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# భూసార పరీక్షతో అధిక దిగుబడి



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:-**

పంట పొలాలకు భూసార పరీక్షలు చేయిస్తే అవసరమయ్యే పోషకాలను అందించి అధిగ దిగుబడులు సాధించవచ్చని హైదరాబాద్ లోని మల్లా రెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు సూచించారు. న్యాల్కల్ మండల పరిధిలోని మెంటల్ కుంట గ్రామాల్లోని రైతులకు మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష, ఎరువుల వాడకం, కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పొలాల్లో మట్టిని పరీక్ష చేస్తే భాస్వరం, పొటాషియం, నత్రజని వటి మూలకాల నిష్పత్తి తెలుస్తుందన్నారు.తద్వార భూమి మొక్కలకు కావాల్సిన పోష కాలను అందిస్తూ మొక్కల ఎదుగుదలకు దిగుబడిని అందించడంలో కీలక పాత్ర పోషి స్తుందన్నారు. రైతులు పంటలు సాగు చేసే ముందు తప్పని సరిగా భూసార పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, టి మనోజ్, ఎం యశ్వంత్, ప్రవీణ్, వంశీ, అఖిల్ సాయి,అతర్వన, సాయి తేజ్, రైతులు పాల్గొన్నారు.

# "విద్యే సమాజ అభివృద్ధికి మూలం"

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**




మహాత్మా జ్యోతిబా బాలుర పాఠశాల, సంగారెడ్డిలో ఈ రోజు జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన శిబిరం ప్రధాన జిల్లా మరియు సెషన్స్ జడ్జి%–%కమ్%–%జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్పర్సన్ జి. భవాని చంద్ర ఆదేశాల మేరకు నిర్వహించబడింది. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి%–%సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ, భారత తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్మరించి, విద్య ప్రతి వ్యక్తికి మౌలిక హక్కు మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి మార్గదర్శక శక్తి అని వివరించారు.ఆమె విద్యార్థులకు న్యాయ అవగాహన, పిల్లల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, మహిళా రక్షణ చట్టాలు మరియు సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**పుల్కల్ మేజర్ న్యూస్**

చౌటాకుర్ మండల్ వివిధ గ్రామాల లబ్ధిదారులకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు పేదోడికి వైద్యం ఖర్చులు భారం కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోకొంత ఉపయోగపడుతుందని వారికి అండగా నిలవడం జరుగుతుందని ఆర్థికంగా మేలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సుభాష్ రెడ్డి, , తాసిల్దార్ కృష్ణ, గోవర్ధన్ ముదిరాజ్ , వెండి కోల్ రాములు, శివకుమార్ , మాజీ ఎంపీటీసీ కిరణ్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, చక్రియాలు రాజశేఖర్, గణేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నిత్యం పర్యటిస్తూ విద్యాభివృద్ధికి కృషి





## సమస్యల పరిష్కారంలో వేగం ప్రత్యేక శ్రద్ధ

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్నాయి. రెవెన్యూ పర్యటనలో భాగంగా గ్రామాల్లో తిరుగుతూ భూ సమస్యలు, ప్రజల సమస్యలు తెలుసుకుంటూనే, అక్కడి ప్రభుత్వ పాఠశాలలో , వారితో కలిసి భోజనం చేయడం వంటి కార్యాచరణలకు ఆయన క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న

**విద్యార్థుల చదువులపట్ల ప్రత్యేక శ్రద్ధ**

పదో తరగతి విద్యార్థులకు బోధన ఎలా నిర్వహిస్తున్నారు? వారికి అవసరమైన మార్గదర్శనం, అదనపు తరగతులు, పరీక్షా సన్నాహకాలు ఎలా ఉన్నాయనే విషయాలను అశోక్ ప్రత్యక్షంగా పరిశీలించడం రోజువారీ అలవాటుగా మార్చుకున్నారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా మధ్యాహ్న భోజనం నాణ్యత, ఆహార పరిమాణం, వంటశాల పరిశుభ్రత, ఆహారంలో పోషక విలువలపై తహసిల్దార్ స్వయంగా తనిఖీలు చేస్తున్నారు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారంలో వేగం**

భూ వివాదాలు సర్వే సమస్యలు భూముల సమస్యలువంటి అనేక రెవెన్యూ అంశాలను ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాల్లో పర్యటిస్తూ వేగంగా పరిష్కరిస్తూ ప్రభుత్వం ఉద్దేశించిన పారదర్శక పాలనను అమలు చేస్తున్నారు

**అధికారి అంటే ఇలాగే ఉండాలి ప్రజల ప్రశంసలు**

విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ వారికి ధైర్యం ఇవ్వడం, చదువులపై శ్రద్ధ చూపడం, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ముందుండి పనిచేయడం తహసిల్దార్ అశోక్ ప్రత్యేకతగా నిలుస్తోంది.ఆయన చేస్తున్న సేవలపై గ్రామ ప్రజలు, విద్యార్థులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, "మా మండలానికి ఇలాంటి తహసిల్దార్ రావడం అదృష్టం", "మా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయి, మా పిల్లల చదువులకూ శ్రద్ధ" అంటూ అభినందనల వెల్లువ వ్యక్తం చేస్తున్నారు.

"మరిన్ని సేవలు అందించాలని ప్రజల ఆకాంక్ష" కొండాపూర్ ప్రజలు తహసిల్దార్ అశోక్ మరిన్ని కార్యక్రమాలు విద్య, ఆరోగ్యం, వ్యవసారం రంగాల్లో చేపట్టాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలను స్థిరంగా బలోపేతం చేయాలని ఆయన కృషి ప్రజల్లో మంచి ఆదరణ పొందుతోంది.

# సంగారెడ్డి బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ సాధనకై ధర్మ దీక్ష

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



బిసి లకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాల్లో ల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని, 42% శాతం బీసీ రిజర్వేషన్ లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలి,తెలంగాణా అసెంబ్లీ ఆమోదం తెలిపిన 42% శాతం బి సి రిజర్వేషన్ ల బిల్లు ను వెంటనే ఆమోదం తెలుపలని, 42% శాతం బి సి రిజర్వేషన్ లను చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ బీసీ జే ఎ సి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగ సంగారెడ్డి జిల్లాబీసీ జే ఏ సి చైర్మన్ ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో ధర్మ దీక్ష నిర్వహించడం జరిగింది ఇట్టి దీక్ష కార్యక్రమనికి బీసీ బహుజన సంఘాలు మద్దతు ప్రకటించి దీక్ష లో పాల్గొన్నాయి. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న టీపీ జే ఏ సి నాయకులు బీసీ జే ఏ సి ముఖ్య సలహాదారుల వై అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ లను 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్ట బద్ధత కల్పించాలని అన్నారు.ఇట్టి దీక్ష కు మద్దతు ప్రకటించిన బహుజన సంఘాల నాయకులు అనంతయ్య జి మల్లయ్య లు మాట్లాడుతూ బి సి ల ఐక్య పోరాటం ద్వారా రిజర్వేషన్ లను సాదించాలి అని బీసీ ల న్యాయ మై న డిమాండ్ ల కొరకు మా సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బీసీ జే ఏ సి వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర కన్వీనర్ లు కుమ్మరి సాయిలు, మల్లికార్జున్ పాటిల్, కోప్పేరా వెంకట హరి హార కిషన్ మీడియా ప్రతినిధి మహేష్ కుమార్ , కో కన్వీనర్ లు మానస, మంగమ్మ, శృతి, వీరమని, శ్యామల నిర్మల, మంజుల, న్యాయవాది డి. నారాయణ,సురేందర్, సుదర్శన్ గౌడ్ సుధాకర్, కొండల్, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు వడ్డే లింగయ్య, రాందాస్, అంబదాస్ తాంద్ర రాజు, సుమన్, బిక్షపతి,జై పాల్, దత్తత్రి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో ఆరోగ్యం..

## టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




క్రీడలతో ఆరోగ్యం సాధ్యం అన్నారు తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.. మంగళవారం తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నిర్మల జగ్గారెడ్డి హాజరైనారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ముందుకు వెళ్ళాలి అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ప్రాధాన్యం ఉంటుంది అన్నారు.విద్యార్థులు ఫోన్ కు దూరంగా ఉండడం వల్ల చదువు పై శ్రద్ద పెరుగుతుంది అన్నారు.విద్యార్థులు చదువుకు క్రీడాలకు సమానమైన ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు ..ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ, తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, చింతల సాయి కుమార్, భాను ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఈ మాస్టర్ మైండ్స్ ఈ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో నాలెడ్జ్ ఎక్స్పో




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి చౌరస్తా సండే మార్కెట్ లోని ది మాస్టర్ మైండ్స్ ఈ టెక్నో స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నాలెడ్జ్ ఎక్స్పో విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులకు మారుతున్న కాలానుగుణంగా విద్యారంగంలోని మార్పులు, సమాజంలోని మార్పులు, మన సంస్కృతి, సంప్రదాయాలను విశ్లేషిస్తూ... విద్యార్థులతో నాలెడ్జ్ ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మన ఆచార సంప్రదాయాలను విద్యార్థులకు అద్భుతంగా వివరించారు. ఈకార్యక్రమంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా TGIICచైర్మన్ నిర్మలజగ్గారెడ్డి, వాసవి మా ఇల్లు సేవా సంస్థ అధ్యక్షులు, %బూజజ%ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, మాస్టర్ మైండ్స్ స్కూల్స్ చైర్మన్ రాజు సంఘాని, హెూప్ న్యూరో హాస్పిటల్ కృష్ణమూర్తి, అడ్వకేట్ అభినవ్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గున్నారు...

# ఘనంగా మాజీ ఎంపీపీ జయంతి వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీలో మాజీ ఎంపీపీ స్వర్గీయ ప్రతాప్ రెడ్డి 71వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పారిశ్రామికవాడ, మున్సిపల్ పాత కార్యాలయం ముందుగా ప్రతాప్ రెడ్డి విగ్రహాలకు ఆయన తనయుడు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బొల్లారం పట్టణాభివృద్ధికి ప్రతాప్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేఎస్ పీపీలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విద్యా షా 'రంగ్ సుఫియానా'

**పటాన్ చెరు మేజర్ న్యూస్ ...**

.ప్రఖ్యాత భారతీయ గాయని, స్వరకర్త, రచయిత్రి విద్యా షా సూఫీ సంగీతం 'రంగ్ సుఫియానా' మంగళవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ)లో ప్రేక్షకులను మంత్రుముగ్ధులను చేసింది. 'సంస్కృతి' పేరిట కేఎస్ పీపీ నిర్వహిస్తున్న తొలి సాంస్కృతిక కార్యక్రమం ఇది.దక్షిణ భారత కుటుంబంలో జన్మించి, కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందిన విద్యా షా విభిన్న సంగీత సంప్రదాయాలను సమాన అభిరుచితో సాధన చేశారు. తుమ్రీ, దాద్రా లేదా సూఫీ అయినా దాని స్ఫూర్తిలో పూర్తిగా మునిగిపోయినప్పుడే నిజమైన సంగీతం ప్రారంభమవుతుందని ఆమె విశ్వసిస్తారు. 'సంగీతం హృదయాలను తాకుతుంది. ఆ భావోద్వేగ సంబంధం అన్నిరకాల సంగీతానికి సారాంశం' అని ఆమె తన ప్రదర్శన సమయంలో నిరూపించడమే గాక, తన హృదయపూర్వక ప్రదర్శనలు, సంభాషణల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.సారంగిపై కమల్ అహ్మద్, తబలాపై సర్దార్ ఖాన్, కీబోర్డుపై ఉమర్ ఖాన్, ప్యాడ్ లో మానస్ దాస్ గుప్తా తదితరులు విద్యా షాకు సహకారం అందించారు.

***కళాకారిణి గురించి:***





న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ గాయని, స్వరకర్త విద్యా షా, ఉత్తర భారత శాస్త్రీయ సంప్రదాయాలలో విద్వాంసులు శుభ ముద్గల్, ముజాహిద్ హుస్సేన్ ఖాన్, శాంతి హిరానంద్ ల వద్ద శిక్షణ పొందే ముందు కర్ణాటక సంగీతాన్ని కూడా నేర్చుకున్నారు. ఆమె తాన్సేన్ సమరోహ్ (గ్వాలియర్), ది కెన్నెడీ సెంటర్ (వాషింగ్టన్ డీసీ), ది ఆసియా సొసైటీ (న్యూయార్క్), ది బోడే మ్యూజియం (బెర్లిన్) వంటి ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శనలు ఇచ్చారు.ఆమె చేపట్టిన ప్రాజెక్టు- 'ఉమెన్ ఆన్ రికార్డ్'కు చార్లెస్ వాలెస్ అవార్డుతో పాటు, భారత ప్రభుత్వం నుంచి సీనియర్ ఫెలోషిప్ గ్రహీత అయిన విద్యా షా రచన గ్రామోఫోన్ యుగం నుంచి తొలి మహిళా ప్రదర్శనకారుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంది. భక్తి కవయిత్రులపై ఆమె చేసిన పరిశోధన ఠాగూర్ స్కాలర్ షిప్ (2023)ను కూడా అందుకుంది.'జల్సా: ఇండియన్ ఉమెన్స్ జర్నీ ఫ్రమ్ ది సలోన్ టు ది స్టూడియో' (తులిక బుక్స్) రచయిత్రి విద్యా షా. గోవా విశ్వవిద్యాలయంలో (2016-20) భారతీయ సంగీతం కోసం నానా షిర్గావ్కర్ చైర్ ప్రొఫెసర్ గా ఆమె పనిచేశారు. 'మాంటో' చిత్రంలో 'బోల్ కే లబ్ ఆజాద్ హై తేరే' పాటతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం, ఆమె భారతదేశ అస్పృశ్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి, ప్రోత్సహించడానికి అంకితమైన భూమా ట్రస్టుకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.



# శివపూజా మహోత్సవం

## భక్తి పరవశంలో శ్లోకా ది గ్లోబల్ స్కూల్, ఇస్నాపూర్ లో ఘనంగా నిర్వహణ

పటాన్ చెరు మేజర్ న్యూస్....శ్లోకా ది గ్లోబల్ స్కూల్, ఇస్నాపూర్ లో శ్రీ శివపూజా మహోత్సవం భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులు లార్డ్ శివుడు, పార్వతి దేవి, గణేశుడు, కార్తికేయ స్వామి వంటి దేవతా పాత్రల్లో అద్భుతమైన వేషధారణతో ఆకట్టుకున్నారు. వేదికను శివపార్వతుల విగ్రహం, దీపాలంకరణలు, పుష్పాలతో అందంగా అలంకరించారు.పూజారులు వేదమంత్రాలతో యజ్ఞాన్ని నిర్వహించగా, పూజా స్థలమంతా భక్తి స్ఫూర్తితో మార్మోగింది. ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయ విలువల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్లోకా గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. జైపాల్‌రెడ్డి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. అంజనా , అకడమిక్ హెడ్ భగి బాలాజీ , ప్రిన్సిపల్ కృష్ణవేణి పాల్గొని విద్యార్థులను అభినందించారు.వారు మాట్లాడుతూ ు విద్యార్థుల్లో భక్తి, నైతిక విలువలు, సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణం "ఓం నమః శివాయ" నినాదాలతో మార్మోగి, భక్తి పరవశ వాతావరణాన్ని సృష్టించింది.




